**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ,**

**తేదీ : 27 నవంబర్, 2020.**

**శ్రీయుత వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,
వెలగపూడి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. – **జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

**విషయం : కలాష్ సీడ్స్ కంపెనీ మిర్చీ విత్తనాలు వేసి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించుటకు తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ...**

**ఆర్యా,**

పెదకూరపాడు గ్రామంలో 400 ఎకరాలలో కలాష్ సీడ్స్ మిర్చి ఎఫ్‌చిల్లా – కె.ఎస్.పి.1436 అలాగే 270 రకాల విత్తనాలతో మిర్చిసాగు చేసి తీవ్రంగా నష్టపోయారు. 10 గ్రాములు ప్యాకెట్ రూ.600లు చొప్పున ఎకరాకు 15 ప్యాకెట్లు విత్తనాలతో నారు పెంచి నాటారు. విత్తనాలు ఖరీదు నారు పెంచి నాటేందుకు ఎకరాకు రూ.18,000లు ఖర్చు అయినది. కౌలు ఎకరాకు రూ.20,000లు పెట్టుబడి మొత్తం ఎకరాకు లక్ష రూపాయలు అయినది. పంట లేనందున ఇదంతా నష్టం వస్తుంది. 1436 రకానికి ప్రభుత్వం ఫాం–సి అనుమతి కూడా లేదు. రైతుల్ని మోసం చేశారు.

మిర్చి నాటి 80 రోజులైనా కాపు లేదు. మొక్క పెరుగుదల ఆగిపోయి మరగుజ్జులా ఉంది. 100 శాతం మొక్కలకు వైరస్ సోకింది. ఏ మందులు కొట్టినా వైరస్ పోలేదు. వైరస్‌ను తట్టుకుంటుందని నమ్మించి కంపెనీ ప్రతినిధులు, డీలర్లు, డిస్ట్రిబ్యూటర్లు విత్తనాలు అమ్మారు. కాపు లేదు. రైతులు కంపెనీ విత్తనాలు వేసి పూర్తిగా నష్టపోయారు.

(1) కావున నష్టపోయిన ప్రతి ఎకరాకు లక్ష రూపాయలు నష్టపరిహారం ఇప్పించాలి. (2) నాసిరకం విత్తనాలు అమ్మి మోసం చేసి, నష్టం కలిగించిన కలాష్ కంపెనీ ప్రతినిధులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని కోరుతున్నాను.

అభివందనములతో...

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి

నోట్ :

– బిల్లు జీరాక్సు కాపీ, విత్తనాల ప్యాకెట్ ఫోటో, వ్యవసాయ శాఖా, గుంటూరు జిల్లా జాయింటు డైరెక్టరు వారికి సమర్పించడమైనది.

– ఈ కల్తీ విత్తనాల మోసం వల్ల ఇంకా కొన్ని గ్రామాల్లో రైతులు మోసపోయారు.